సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 10+8 వెల: ₹ 5.50

సంపుటి: 16 సంచిక: 194

బుధవారం 4-10-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'



లక్షల్లో డిజైన్లు.. వేలల్లో వెరైటీలు..
అద్భుతమైన ప్రారంభోత్సవ ఆఫర్లు
THE ONE STOP SHOP
1+1 OFFERS
COMBO OFFERS
ఇంకా మరెన్నో
CMR SHOPPING MALL
The joy of life
బస్ స్టేషన్ ఎదురుగా, ఉప్పల్
శారీస్
1 బందారులంక శారీస్ ₹69
1 సూరత్ శారీస్ ₹99 ONLY
2 సూరత్ ప్రింట్ శారీస్ ₹350
2 ఫ్యాన్సీ శారీస్ ₹389
2 ఆరెంజ్ షిఫాన్ శారీస్ ₹400
2 సూరత్ ప్రింట్ శారీస్ ₹444
2 కేరళ కాటన్ శారీస్ ₹499
2 సూరత్ ఫ్యాన్సీ శారీస్ ₹500
3 మార్బుల్ ప్రింట్ శారీస్ ₹555
2 రెయిన్‌బో శారీస్ ₹600
2 హ్యాండ్లూమ్ కాటన్ శారీస్ ₹666
3 సూరత్ కాంబో శారీస్ ₹749
2 కాటన్ శారీస్ ₹777
2 ఫ్యాన్సీ బూటా శారీస్ ₹799
2 బనారస్ బాతిక్ ₹800
2 మల్ మల్ కాటన్ ప్రింట్ శారీస్ ₹888
2 సాఫ్ట్ సిల్క్ శారీస్ ₹888
2 కుంభకోణం శారీస్ ₹999
2 కుప్పడం శారీస్ ₹1199
2 పాటూర్ శారీస్ ₹1299
2 ఉప్పాడ శారీస్ ₹2999
2 మాంగళ్య పట్టు శారీస్ ₹2999
2 చంద్రిక పట్టు శారీస్ ₹4000
2 మహాదేవ పట్టు శారీస్ ₹5000
కిడ్స్‌వేర్
2 హోసరీ కాప్రీస్ ₹199
2 కాటన్ ఫ్రాక్స్ ₹399
2 బాయ్స్ లోయర్స్ ₹399
2 బాయ్స్ కాటన్ ప్యాంట్స్ ₹399
2 బాయ్స్ టీ-షర్ట్స్ ₹449
2 బాయ్స్ షర్ట్స్ ₹449
2 బాబా సూట్స్ ₹499
2 హోసరీ ఫ్రాక్స్ ₹499
2 గర్ల్స్ స్కర్ట్స్ ₹599
మెన్స్‌వేర్
మెన్స్ టీ-షర్ట్స్ ONLY ₹99
2 ఫార్మల్ షర్ట్స్ ₹499
2 ఫార్మల్ ట్రౌజర్స్ ₹499
3 మెన్స్ టీ-షర్ట్స్ ₹499
2 క్యాజువల్ షర్ట్స్ ₹899
3 ఫార్మల్ షర్ట్స్ ₹899
3 ఫార్మల్ షర్ట్స్ ₹949
2 క్యాజువల్ డెనిమ్స్ ₹999
5 క్యాజువల్ షర్ట్స్ ₹999
3 కాటన్ ట్రౌజర్స్ ₹1199
మెన్స్ డ్రెస్ మెటీరియల్
1+1 ₹499
1+1 ₹999
ఉమెన్స్‌వేర్
4 దుపట్టాస్ ₹99
2 లేడీస్ కుర్తీస్ ₹199
2 లేడీస్ లెగ్గింగ్స్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹199
2 లేడీస్ నైటీస్ ₹333
1 కాటన్ డ్రెస్ మెటీరియల్ ₹333
2 లేడీస్ కుర్తీస్ ₹349
2 లేడీస్ షార్ట్స్ ₹349
3 లేడీస్ ప్లాజో ₹399
2 లేడీస్ కుల్లోట్స్ ₹399
1 చుడీదార్ రెడీమేడ్ ₹444
2 లేడీస్ టీ-షర్ట్స్ ₹499
2 లేడీస్ కుర్తీస్ ₹555
2 కాటన్ వర్క్ డ్రెస్‌మెటీరియల్స్ ₹555
2 పలాజో సెట్ ₹649
2 స్ట్రెయిట్ కట్ చుడీదార్స్ ₹666
2 కాటన్ ప్రింట్ వర్క్ డ్రెస్‌మెటీరియల్స్ ₹799
2 సింథటిక్ డ్రెస్ మెటీరియల్ ₹859
2 పటియాలా చుడీదార్స్ ₹888
3 డ్రెస్‌మెటీరియల్స్ కాంబో ప్యాక్ ₹999
2 నెట్ గాగ్రా ₹1399
2 ప్రింట్ గాగ్రా ₹1599
మిల్స్ బెడ్ షీట్స్
1+1 ₹299
(6x6) 1+1 ₹666
జైపూర్ బెడ్‌షీట్స్
1+1 ₹549
పిల్లోస్ 1+1 ₹199
• చీరలు • చుడీదార్స్ • గాగ్రాస్ • ఉమెన్స్ వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్ రెడీమేడ్స్ • కాస్మెటిక్స్
FOLLOW US ON
/cmrshoppingmallindia /cmrshoppingmall
• విశాఖపట్నం • గాజువాక • గోపాలపట్నం • గుంటూరు • రాజమహేంద్రవరం • విజయనగరం • శ్రీకాకుళం • తిరుపతి • కాకినాడ • ఏలూరు • అనకాపల్లి • భీమవరం • అమలాపురం • నరసన్నపేట • నర్సీపట్నం • ఒంగోలు • విజయవాడ • కొత్తగూడెం • ఖమ్మం • సూర్యాపేట • మిర్యాలగూడ

క్లుప్తంగా...

స్కాలర్‌షిప్స్ పంపిణీ



విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ

గౌతంనగర్: తెలుగు క్యాథలిక్ సొసైటీ గౌతంనగర్ ఆధ్వర్యంలో క్యాథలిక్ విద్యార్థులకు చదువు కోసం స్కాలర్‌షిప్స్ పంపిణీ గౌతంనగర్‌లోని సొసైటీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమానికి హాజరైన గంపా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువు కోసం చేయూత అందించడం హర్షణీయం అన్నారు. అధ్యక్షుడు లయన్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేశామన్నారు. జార్జిరెడ్డి, సౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేద పారాయణం



మల్కాజిగిరి: టీటీడీ స్కీం వేద పారాయణంలో భాగంగా సికింద్రాబాద్ ప్రాంతీయ వేద పండితులచే మూడు రోజులుగా జరుగుతున్న సంపూర్ణ చతుర్వేద పారాయణం మల్కాజిగిరి గీతానగర్‌లో మంగళవారం ముగిసింది. జంట నగరాల్లో పలు దేవాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జంట నగరాల సూపర్‌వైజర్ కాశీపతి సోమయాజులు తెలిపారు.

ఫొటోగ్రాఫర్ల సంఘం కార్యవర్గం ఎన్నిక



రామంతాపూర్: అంబర్‌పేట్, హబ్సిగూడ ట్విన్ సిటీస్ ఫొటోగ్రాఫర్ల సంఘానికి మంగళవారం నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెంటమ్ ఉదయ్, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, కోశాధికారిగా నాగరాజు, ప్రధాన సలహాదారులుగా రవీందర్, వేణుగోపాల్, బాబు, రాజు, శ్యామ్ తదితరులు ఎన్నికయ్యారు.

అభివృద్ధి పనులకు సహకరించండి



స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయశాంతి

అల్వాల్: అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి కోరారు. మంగళవారం చంద్రాపురం కాలనీలో డీసీ శ్రీనివాసరెడ్డి, ఏసీపీ సయ్యద్, టీపీఎస్ రాజేందర్, ఈఈ రాజుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపు సమస్య పరిష్కారానికి బాక్స్ డ్రైన్ల నిర్మాణం చేపట్టామన్నారు. కొంత మంది అడ్డుకోవడం తగదని అందరి కోసం సహకరిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రేమ్, రాజు, మల్లేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌కు 100 పడకల ఆస్పత్రి మంజూరు

ఉప్పల్: ఉప్పల్‌కు 100 పడకల ఆస్పత్రి మంజూరైందని ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి జీవో మంగళవారం విడుదలైంది. కొన్ని సంవత్సరాలు ఇక్కడి ప్రజలు, నాయకులు ఎదురు చూస్తున్న 100 పడకల ఆస్పత్రికి జీవోతో దారి సులభతరమైంది. దాదాపు రూ.37.50 కోట్లతో ఈ ఆస్పత్రిని నిర్మించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన కాలనీ ప్రతినిధులు

బోడుప్పల్: కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఎల్ఆర్, అక్షయ కాలనీ ప్రతినిధులు మంగళవారం 3వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్‌ను కోరారు. రోడ్డు నంబర్-2, 7లో సీసీ రోడ్లు మంజూరైనందుకు ఆయనను అభినందించారు. అదేవిధంగా మిగతా రోడ్ల గురించి చర్చించినట్లు తెలిపారు. రోడ్డు నంబర్-4, 5లో రోడ్డుపై నిలిచే వాటర్‌ని డ్రైనేజీలోకి మళ్లించాలని కోరగా అందుకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో ఎంఎల్ఆర్, అక్షయ కాలనీ అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కీసర కళ్యాణ్ కుమార్‌రెడ్డి, కోశాధికారి మేకల అశోక్‌రెడ్డి తదితరులున్నారు.

ఆస్తిపన్ను డబ్బులు జేబుల్లోకి..

- ప్రజల నుంచి వసూలు చేసిన రూ.30 లక్షలు
- ఖజానాలో జమచేయని వైనం
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- ఇద్దరు అధికారులు సస్పెండ్
- 11 మంది ఉద్యోగుల తొలగింపు
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుతో దర్యాప్తు



బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో బిల్లు కలెక్టర్లు(ఔట్ సోర్సింగ్) ప్రజల నుంచి సుమారు రూ.30 లక్షలు ఆస్తిపన్ను వసూలు చేసి గోల్‌మాల్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజల నుంచి వసూలు చేసి సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమ చేయాల్సి ఉంది. కానీ బిల్లు కలెక్టర్లు, రెవెన్యూ విభాగంలో పనిచేసే అధికారులు కలిసి సదరు అమౌంట్‌ను ఖజానాలో జమ చేయకుండా తమ సొంత అవసరాలకు వాడుకున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు రెవెన్యూ ఆఫీసర్, అకౌంటెంట్‌పై సస్పెన్షన్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి సదరు ఉద్యోగుల నుంచి రూ.30 లక్షలు వసూలు రికవరీ చేసి, 11 మంది ఉద్యోగులు(ఔట్ సోర్సింగ్)ను విధుల నుంచి తొలగించారు.

ఏప్రిల్ మాసంలో ఆస్తిపన్ను వసూలు

2023 ఏప్రిల్ మాసంలో బిల్లు కలెక్టర్లు స్పెషల్ డ్రైవ్ కింద ఆస్తిపన్ను వసూలు చేశారు. బిల్లు కలెక్టర్లు వసూలు చేసిన అమౌంట్‌ను అదే రోజు బ్యాంక్‌లో జమ చేయాల్సి ఉంటుంది. కానీ బిల్లు కలెక్టర్లు, రెవెన్యూ, అకౌంటెంట్ కుమ్మక్కై వసూలు చేసిన ఆస్తిపన్ను సుమారు రూ.30 లక్షలను జమ చేయలేదు. అప్పుడు ఇన్‌చార్జి కమిషనర్‌గా పనిచేసిన వాణిరెడ్డి దృష్టికి ఈ విషయం రాగా ఉద్యోగులకు మెమోలు ఇచ్చారు.

ప్రస్తుత కమిషనర్ హయాంలో వెలుగులోకి..

బోడుప్పల్ కమిషనర్‌గా జి.వేణుగోపాల్‌రెడ్డి 2023 జూలై 7వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత అకౌంట్స్‌ను పరిశీలించారు. దీంతో వారం రోజుల క్రితం ఏప్రిల్ మాసంలో జరిగిన రూ.30 లక్షల గోల్‌మాల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వెంటనే బిల్ కలెక్టర్లు, సదురు ఉద్యోగుల నుంచి రూ.30 లక్షల అమౌంట్‌ను రికవరీ చేశారు.

11 మంది బిల్లు కలెకర్లు విధుల నుంచి తొలగింపు

నిధుల గోల్‌మాల్ విషయంలో ప్రస్తుత కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ ఆఫీసర్ మంజులత, అకౌంటెంట్ లక్ష్మిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు సస్పెన్షన్ విధిస్తూ ఆర్డర్ చేయడం జరిగింది. మిగతా 11 మంది బిల్లు కలెక్టర్ల(ఔట్‌సోర్సింగ్)ను కమిషనర్ విధుల నుంచి తొలగించి వారిపై మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం తొలగించిన బిల్ కలెక్టర్ స్థానంలో రెగ్యులర్ ఉద్యోగులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: కార్పొరేటర్ వెంకటేశ్ యాదవ్

ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసి ప్రభుత్వ ఖజానాలో జమ చేయని ఉద్యోగులు, రెవెన్యూ విభాగం అధికారులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఐదు నెలల క్రితం పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను ఇప్పటి వరకు జమ చేయని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇలాంటి అవకతవకలు జరిగాయని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

> **రెండు రోజుల ఆస్తిపన్ను జమ చేయలేదు**
>
> 2023 సంవత్సరం ఏప్రిల్ మాసంలో రెండు రోజుల ఆస్తిపన్ను జమచేయలేదు. అంతర్గత ఆడిట్ నిర్వహించి సుమారు రూ.30 లక్షలు జమ కాలేదని గమనించాం. దీనికి బాధ్యులైన బిల్ కలెక్టర్లను విధుల నుంచి తొలగించాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగులను రెవెన్యూ ఆఫీసర్, అకౌంటెంట్‌పై సస్పెన్షన్ వేశారు.
>
> – జి.వేణుగోపాల్‌రెడ్డి, కమిషనర్

సాయిరాంనగర్ కాలనీలో ప్రతి సమస్యను పరిష్కరిస్తా



ఉప్పల్ సాయిరాంనగర్ కాలనీవాసుల సమస్యలు వింటున్న బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎల్ఆర్

ఉప్పల్: సాయిరాంనగర్ కాలనీలో తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తామని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ సాయిరాంనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. స్థానికులు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, హైటెన్షన్ లేన్ మార్చాలని, యువత కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, సీతారామచారి, నరసింహచారి పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో ఉంటా..

రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లోని ప్రజలు తనకు సుపరిచితులేనని, రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు, నేతలకు అందుబాటులో ఉండి ఎవరికీ ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. రామంతాపూర్‌లోని పూనమ్ భవన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన డివిజన్ టీఆర్ఎస్ కార్యకర్తలు, నేతల సమావేశానికి మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదు సంవత్సరాలు అందరికీ అందుబాటులో ఉండే సేవకుడిగా పని చేస్తానన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉప్పల్‌లో పెండింగ్‌లో ఉన్న వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు విషయమై ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు దృష్టికి తెచ్చానని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించి మంగళవారం ఆస్పత్రి ఏర్పాటుకు జీవో కూడా విడుదల చేశారన్నారు. ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, రాష్ట్ర మత్స్యశాఖ ఫెడరేషన్ వైస్ చైర్మన్ ధీటి మల్లయ్య, మాజీ కార్పొరేటర్లు గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, గొల్లూరి అంజయ్యతో పాటు టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ ముస్తాక్, సీనియర్ టీఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, దయాకర్‌రెడ్డి, శాక రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నేషనల్ స్కూల్ స్వర్ణోత్సవ వేడుకలు

మల్కాజిగిరి: ఆర్‌కేనగర్‌లోని నేషనల్ హైస్కూల్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా పూర్వ విద్యార్థుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ వ్యవస్థాపక సభ్యులు సుబ్బారావు, అప్పారావు, సోమేశ్వరరావు మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా అసోషియేషన్ ఆధ్వర్యంలో యాభై ఏళ్లుగా నిర్వహించడం సాధారణ విషయం కాదన్నారు. పాఠశాలలో చదువుతున్న ఎందరో విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో ఉన్నారని, పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల మాజీ, ప్రస్తుత ఉపాధ్యాయ కమిటీ సభ్యుడు సోమశేఖర్, కరస్పాండెంట్ రవికిరణ్, కమిటీ ప్రతినిధులు రాఘవేంద్రగుప్తా, ఎసంజయ్, సాయినాథ్, సుధాకర్, మణి, కృష్ణ, ప్రమోద్‌రెడ్డి, శివకుమార్, శ్యామ్, విజయ్‌కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ ఉపాధ్యాయుల సమ్మేళనం

మౌలాలిలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ పర్యటన



మౌలాలిలో పర్యటిస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

మౌలాలి: మౌలాలిలో మిలాద్ ఉన్ నబీ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ డీఎస్ చౌహాన్ మంగళవారం మౌలాలిలోని మసీద్‌ను సందర్శించారు. పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట మల్కాజిగిరి డీసీపీ జానకి దరావత్, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

నందికంటికి మద్దతుగా పలువురి రాజీనామా

మల్కాజిగిరి: మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నందికంటి శ్రీధర్‌కు భరోసా ఇవ్వకపోవడం, ఆయనకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో పార్టీకి చెందిన పలువురు నాయకులు రాజీనామా చేశారు. మల్కాజిగిరిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాష్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా కాపాడుకోవడమే కాకుండా నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపై నందికంటి శ్రీధర్ తీసుకొచ్చాడన్నారు. అధిష్టానం ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీ నేత అయిన నందికంటికి పార్టీ టికెట్టుపై భరోసా ఇవ్వకపోవడమే కాకుండా ఆయనను ఇబ్బంది పాలు చేసిన వారిని పార్టీలో చేర్చుకోవడం దారుణమన్నారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌కుమార్, వంశీ ముదిరాజ్, మీడియా కన్వీనర్ గుత్తి చందు, మైనార్టీ నాయకుడు అలీ, యూత్ అధ్యక్షుడు రెబ్బవాసుతో పాటు సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రాములు, కిరణ్‌కుమార్, నరసింహగౌడ్, బాలక్రిష్ణ, వేణుగోపాల్, నవనీత, షహీన్‌సుల్తానా తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలి



రాఘవేంద్రనగర్‌లో పనులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంజూరైనా పనులను ఎన్నికలలోపు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం రాఘవేంద్రనగర్ కాలనీ శివనర్సింగ్ హోమ్ వెనుక వీధిలో రోడ్ల నిర్మాణానికి రెండు నెలల క్రితం రూ.20 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభించకపోవడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల విషయంలో అలసత్వం వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నేతలు ముత్యంరెడ్డి, అశ్వత్థామ రెడ్డి, విఠల్ యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రీతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌కు వినతి



కార్పొరేటర్ సునీతకు సమస్యలు తెలుపుతున్న లక్ష్మీనగర్ కాలనీవాసులు

మౌలాలి: మౌలాలి డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్‌యాదవ్‌ను కలిసి కోరారు. కాలనీలో ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్డు సమస్య కూడా ఉందని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇందుకు కార్పొరేటర్ స్పందించి ఏఈ శ్రీనివాస్‌ను పిలిచి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో లక్ష్మీనగర్ కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీలో సంబరాలు

కుషాయిగూడ: ఉప్పల్‌లో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటుకు జీవో విడుదల చేయడంపై హెచ్‌బీకాలనీలో కార్పొరేటర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ హామీ ఇచ్చిన రెండు రోజుల్లో వంద పడకల ఆస్పత్రికి జీవో తీసుకువచ్చేందుకు కృషి చేసిన బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



బాలుడి మృతిపై న్యాయ విచారణకు డిమాండ్

రామంతాపూర్: పరిధిలోని వివేక్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి హేమంత్‌ను టీచర్ కొట్టడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. అయితే మంగళవారం స్కూల్ ఎదుట ఎస్ఎఫ్ఐ విద్యార్థి నేతలు బాలుడు మరణంపై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. స్కూల్ గేటు వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ బాలుడి మృతిపై న్యాయ విచారణ జరపకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలు అరుణ్ మణికంఠ, సీపీఎం నేతలు ఎర్రం శ్రీనివాస్‌గౌడ్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

మూసీలో మహిళ మృతదేహం

ఉప్పల్: ఉప్పల్- నాగోల్ బ్రిడ్జి వద్ద గల మూసీ నాలాలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళ మృతదేహం మూసీ ఒడ్డున ఉండటాన్ని గమనించిన స్థానికులు ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతదేహం అనుమానాస్పదంగా ఉందని పోలీసులు భావిస్తున్నారు. బంధువులు ఎవరైనా ఉంటే ఉప్పల్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఆందోళన

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆస్పత్రిలో రామతాపూర్‌కు చెందిన ఓ మహిళ మంగళవారం ఉదయం ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరగా పాప జన్మించింది. పాప పరిస్థితి విషమంగా ఉందని నిలోఫర్ ఆస్పత్రి లేదా ఇతర పిల్లల ఆస్పత్రికి వెంటనే తీసుకెళ్లాలని ఆస్పత్రి వైద్యులు సూచించారు. అయితే పాపను నిలోఫర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే శిశువు మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్లే పాప మృతి చెందిందని పాప తల్లిదండ్రులు, బంధువులు ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు.

పనులను పూర్తి చేయాలి

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ హెచ్‌బీకాలనీ-ఫేజ్-2లో బీటీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ ప్రభుదాస్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. డివిజన్‌లో గుర్తించిన సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానికంగా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి పాల్గొన్నారు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలిస్తే సహించేది లేదు



అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేస్తున్న గ్రామపెద్దలు తదితరులు

ఉప్పల్: ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలిస్తే సహించేది లేదని, పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఉప్పల్ గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, కందికంటి అశోక్ కుమార్‌గౌడ్, డాక్యుమెంట్ రైటర్స్ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణగౌడ్, పబ్బతి శేఖర్‌రెడ్డి, మల్లేష్ అడ్వకేట్, కృష్ణమాచారి తదితరులు హెచ్చరించారు. బుధవారం కార్యాలయం వద్ద ఆందోళన చేసి అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఉప్పల్-నాగోల్ రోడ్డు ప్రధాన రహదారిపై 20 గుంటల స్థలాన్ని ఎస్ఆర్‌వో కార్యాలయానికి కేటాయించడంతో పాటు నిర్మాణ వ్యయానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తే.. అధికారులు నిర్మాణంలో నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ భవనంలోకి మార్చేందుకు కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. కార్యాలయాన్ని తరలించాల్సి వస్తే కేటాయించిన స్థలంలో భవనాన్ని నిర్మించి అందులోకి తరలించాలని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ నిధులను దోచిపెట్టాలని చూస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. త్వరలో అన్ని రాజకీయ పార్టీలతో కార్యాచరణ రూపొందించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రూ.4.79 కోట్లతో అభివృద్ధి పనులు



పీర్జాదిగూడలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి



పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్‌లో రోడ్డును ప్రారంభిస్తూ..

- సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం
- మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి: అభివృద్ధి, సంక్షేమంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మంగళవారం రూ.4.79 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సబ్బండ వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో సొంత జాగా ఉన్న పేదలకు ఇంటి నిర్మాణాలకు గృహలక్ష్మి పథకం అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని సమీకృత వైకుంఠదామం, మినీ ట్యాంక్ బండ్ పీర్జాదిగూడ అభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ పాలక మండలి కృషిని అభినందించారు. కార్యక్రమంలో కమిషనర్ ఇస్లావత్ నమ్యా, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, అనంతరెడ్డి, మంజుల రవీందర్, సుభాష్ నాయక్, శశిరేఖా బుచ్చియాదవ్, బచ్చరాజు, బండి రమ్యా సతీష్‌గౌడ్, యుగేందర్‌రెడ్డి, కౌడె పోచయ్య, నాయకులు, కో ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆడబిడ్డలకు పెద్దన్న సీఎం కేసీఆర్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగ రోజు మహిళలు సంతోషంగా ఉండాలని చీరలను కానుకగా సీఎం కేసీఆర్ అందజేస్తున్నారని రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో 25మందికి కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలను మేయర్ వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పేదలకు భరోసా లభిస్తుందని, ఆడబిడ్డలకు ఒక మేనమామగా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.